# స్వర్ణ పతాక విజేతకు సన్మానం

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్ విశ్వ విద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహించిన శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన 4వ సంవత్సరం విద్యార్థి (సీఎస్ఈ) ఎస్.మోహిత్‌రావు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో నిర్వహించిన పురుషుల 'జూబిట్సు' క్రీడా పోటీల్లో స్వర్ణ పతకం సాధించాడు. బుధవారం జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు ఆయనను సన్మానించారు. జేఎన్‌టీయూహెచ్ క్రీడా మండలి కార్యదర్శి ఎన్.ఎస్. దిలీప్ పాల్గొన్నారు.



# పతకాలు సాధించిన విద్యార్థికి అభినందన

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ తరపున పతకాలు సాధించిన శ్రీనిధి కళాశాల బీటెక్ నాలుగో ఏడాది విద్యార్థి మోహిత్‌రావును బుధవారం రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అభినందించారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో ఇటీవల జరిగిన జుజుట్సు (త్రీడీ వీడియో గేమ్) జాతీయ స్థాయి పోటీల్లో రెండు వేర్వేరు విభాగాల్లో మోహిత్‌రావు పాల్గొని బంగారు, కాంస్య పతకాలు సాధించాడు. కార్యక్రమంలో క్రీడా కార్యదర్శి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



మోహిత్‌రావును అభినందిస్తున్న రిజిస్ట్రార్ కేవీఆర్



మోహిత్‌ను సత్కరిస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

# ఆల్ ఇండియా యూనివర్సిటీస్ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూ విద్యార్థికి పతకాలు

హైదరాబాద్ సిటీ, మే 27 (ఆంధ్రజ్యోతి): భోపాల్‌లోని ఎల్ఎన్‌సీటీ విశ్వవిద్యాలయంలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీస్ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూ తరపున ప్రాతినిధ్యం వహించిన బీటెక్ విద్యార్థి మోహిత్ స్వర్ణ, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా మోహిత్‌ను బుధవారం వర్సిటీ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. 'జూజిట్సు' క్రీడా పోటీల్లో మోహిత్ పురుషుల 85 కిలోల కేటగిరీలో స్వర్ణ పతకాన్ని, 85 కిలోల 'ఫుల్ కాంటాక్ట్' విభాగంలో కాంస్య పతకాన్ని సాధించినట్లు స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ దిలీప్ తెలిపారు.



# జూజిట్స్‌లో మోహిత్ రావుకు స్వర్ణ పతకం



మోహిత్‌రావును అభినందిస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ దిలీప్

కేపీహెచ్‌బీకాలనీ, మే 27 (ఆంధ్రప్రభ) : మధ్యప్రదేశ్ రాష్ట్రం బోపాల్‌లోని ఎస్ఎన్‌సీటీ యూనివర్సిటీలో ఏప్రిల్ 20 నుంచి 24 వరకు నిర్వహించిన పురుషుల అఖిల భారత విశ్వవిద్యాలయ జూజిట్స్ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూహెచ్ హైదరాబాద్ విద్యార్థి ఎస్.మోహిత్‌రావు విశిష్ట ప్రతిభ కనబర్చారు. శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన 4వ సంవత్సరం బీటెక్ విద్యార్థి మోహిత్‌రావు, జేఎన్‌టీయూహెచ్ తరపున పోటీల్లో పాల్గొని స్వర్ణ, కాంస్య పతాకాలను సాధించారు. ఈ విజయంతో జేఎన్‌టీయూహెచ్‌కు జాతీయ స్థాయిలో గౌరవం తీసుకువచ్చిన మోహిత్‌రావును విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.కె.వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ క్రీడా మండలి కార్యదర్శి ఆచార్యులు ప్రొఫెసర్ ఎన్ఎస్.దిలీప్, విద్యార్థులు పాల్గొన్నారు.